విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మిర్యాలగూడ, మే 30: విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లో రాణించి భవిష్యత్తులో మంచిపేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో బీఎల్ఆర్ బ్రదర్స్, ఎన్‌వీఆర్ యూత్ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు, యూనిఫాం, అల్పాహారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్‌కు అలవాటు పడి శారీరక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదన్నారు. ఇలాంటి సమ్మర్ క్యాంపులు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఫౌండేషన్ ముఖ్యులు ఆడోత్ అశోక్‌నాయక్, చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, రుణాల్‌రెడ్డి, వెంకన్న, కొమ్ము శ్రీను, జానకిరాంరెడ్డి, నాగునాయక్, లక్ష్మణ్, శరత్, నాగరాజు, అశోక్, మనోహర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్ చంద్రపవార్

పోలీస్ సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తా

నల్లగొండ సిటీ మే 30: ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది కోసం నిర్వహించిన దర్బార్‌లో ఎస్పీ పాల్గొని సాయుధ దళ సిబ్బందికి విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీస్‌ల పాత్ర కీలకమని, సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. విధులు సక్రమంగా నిర్వహించడంతోపాటు ఆరోగ్యం కుటుంబ సభ్యుల సంక్షేమంపై కూడా దృష్టి సారించాలన్నారు. శారీరకంగా దృఢంగా ఉండేందుకు ప్రతిరోజూ వ్యాయామం, క్రీడలు, యోగా చేయాలన్నారు. నిరంతరం విధుల్లో ఉండే సిబ్బందికి వ్యక్తిగత కుటుంబపరమైన శాఖాపరమైన సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని వివరించారు. ఆర్థికపరంగా ముందస్తు ప్రణాళికాతో సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వు డీఎస్పీ శ్రీనివాసులు, ఏవో శ్రీనివాసులు, ఆర్ఐలు సంతోష్, సూరప్పనాయుడు, హరిబాబు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

నకిరేకల్, మే 30: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్ల కాల్చివేతను వెంటనే నిలిపివేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ నకిరేకల్ 7వ మండల మహాసభ పాల్వాయి విద్యాసాగర్ అధ్యక్షతన పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని ప్రకటించడం దేశ పౌరులను హత్య చేయడమేనని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి గౌని లక్ష్మీనర్సయ్య, సహాయ కార్యదర్శి పాల్వాయి విద్యాసాగర్, నాయకులు జంగయ్య, లక్ష్మారెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ల పేరుతో వేధింపులు

నల్లగొండలో టాలెంట్ టెస్ట్‌ను అడ్డుకుంటున్న ఏబీవీపీ నాయకులు

నల్లగొండ రామగిరి మే 30: టాలెంట్ టెస్ట్‌ల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకుడు ఆవుల సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం సాగర్‌రోడ్డులోని ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో రెసోనెన్స్ స్కూల్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షను వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన కార్పొరేట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా కాసుల కోసం కక్కుర్తి పడి విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. రెసోనెన్స్ స్కూల్ ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యార్థులను మభ్యపెడుతూ టాలెంట్ టెస్టుల పేరుతో పరీక్షలు నిర్వహించడాన్ని ఏబీవీపీ అడ్డుకున్నదని, ఇలాంటి టెస్ట్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పిల్లల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ ప్రకారం ప్రతి విద్యార్థికీ ఎలాంటి క్యాపిటేషన్ ఫీజు కానీ పెనాల్టీ లేకుండా అడ్మిషన్ ఇవ్వాలన్నారు. విద్యార్థుల మేధస్సును అంచనా వేయడానికి టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం, ఇంటర్వ్యూలు పెట్టడం నిషేధం. కానీ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు అనుసరించకుండా నియమాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. టెస్ట్‌ల కారణంగా విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యానికి చెందిన విద్యార్థులకు అంతరాయం ఏర్పడి నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉన్నదన్నారు. టెస్ట్‌ల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.

దంచికొట్టిన వాన

జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షం

నల్లగొండ పట్టణంలో కురుస్తున్న వాన

నల్లగొండ, మే 30: నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఆయా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలో సాయంత్రం సమయంలో గంటపాటు వర్షం కురవగా ఆయా మండలాల్లో సైతం మోస్తరు నుంచి భారీగా పడింది. తొలకరి వర్షాలు గతం కంటే ముందుగానే పలకరించటంతో వానకాలం సాగుకు సిద్ధమయ్యే రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతున్నది. జిల్లాలో అత్యధికంగా నిడమనూరులో 53.8, అనుములలో 37.0, నల్లగొండలో 32.0, త్రిపురారంలో 25.3, అడవిదేవుల పల్లిలో 22.0, గుర్రంపోడ్‌లో 18.0, తిప్పర్తిలో 14.0, తిరుమలగిరిసాగర్‌లో 1.0, పీఏ పల్లిలో 9.5, దామరచర్ల 5.3, మిర్యాలగూడ 3.0, నకిరేకల్‌లో 3.0, కేతేపల్లిలో 2.5, మాడ్గులపల్లిలో 1.5 మి.మీ. వర్షం పడగా మిగిలిన మండలాల్లో మిల్లీ మీటర్‌లోపు వర్షం కురిసింది.

నిడమనూరు మండలంలో....

నిడమనూరు, మే 30: మండలంలో శుక్రవారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. కొద్ది రోజులుగా భానుడి భగభగలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. గడిచిన మూడు రోజులుగా వాతావరణం మేఘావృతమైనప్పటికీ వర్షం కురువలేదు. శుక్రవారం ఉదయం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా ఉండటంతో ప్రజలు ఎండ వేడిమి, ఉక్కపోతకు తాళలేక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సాయంత్రం 5 గంటల సమయంలో ఉన్నట్టుండి వాన ఒక్కసారిగా ప్రారంభమై ఎడతెరిపి లేకుండా కురిసింది. రెండు గంటల పాటు కుండపోతగా కురువడంతో జనజీవనం స్తంభించిపోయింది. కాగా నిడమనూరు మండలంలో 23.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ ఏడు ఇదే పెద్ద వర్షంగా రైతులు పేర్కొంటున్నారు. వ్యవసాయ పనుల కోసం ఎదురు చూస్తున్న రైతాంగానికి కురిసిన వర్షంతో ప్రయోజనం చేకూరుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుముల మండలంలో...

హాలియా, మే 30: అనుముల మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వరదనీటితో వీధులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఉడుకపోతతో ఇబ్బందులుపడ్డ జనానికి వాన ఉపశమనం కలిగించింది. వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు చేసుకోడానికి వీలు కలిగిందన్నారు.

నల్లగొండ పట్టణం హైదరాబాద్ రోడ్డులో ...

హాలియాలో కురుస్తున్న వర్షం

వానలో గిరాకీలేక కూర్చున్న వ్యాపారులు

కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

నిడమనూరులో జాతీయస్థాయి కరాటే పోటీలకు విద్యార్థులను ఎంపిక చేస్తున్న కరాటే మాస్టర్ శ్రీనివాస్

నిడమనూరు, మే 30: మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు 30వ జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని వర్తక సంఘం భవన్‌లో కేసరి చందర్ మెమోరియల్ ఆధ్వర్యంలో జరిగే పోటీలకు విద్యార్థుల ఎంపిక నిర్వహించారు. కరాటే శిక్షణ కేంద్రంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు వివరించారు. ఖమ్మంలో జరుగనున్న పోటీలకు జిల్లా నుంచి మొత్తం అండర్-10 విభాగంలో 20 మంది, అండర్-14లో 10మంది బాలబాలికలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన నిడమనూరుకు చెందిన విద్యార్థులు పోతుగంటి రూప, హయతి, హర్జిత్ కుమార్, మాధవ్ సాయి, తేజస్విని, వీణ, ధరణి, శ్రీజ్ఞానదీప్, లాస్యప్రియ, రామ్ చరణ్, శ్రీచరణ్, జీవశ్రీ, లవ్‌లీ, శ్రీగాయత్రి, శివశంకర్, చరణ్, భవ్యశ్రీ, విజయలక్ష్మి, తన్మయిశ్రీ, నిఖిల్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, మే 30: ఈదులగూడెం సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ ఈదులగూడెం ఫీడర్, 11కేవీ శ్రీనగర్‌కాలనీ ఫీడర్ లైన్స్ పనులు జరుగుతున్నాయి. శనివారం పట్టణంలోని ఈదులగూడ, శ్రీనగర్‌కాలనీ, హౌసింగ్‌బోర్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వన్‌టౌన్ ఏఈ మహేష్ శుక్రవారం తెలిపారు.

అయిటిపాములలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, విద్యార్థులు, ఆశ వర్కర్లు

యోగాతో మానసిక ఆరోగ్యం

కట్టంగూర్, మే 30: నిత్యం యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని అయిటిపాముల ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారి ఊర్మిళ అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో యోగా దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నిర్వహించే యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు, గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా ప్రాచీన సంస్కృతిలో భాగమని, మన జీవన విధానంలో వచ్చిన మార్పుల వల్ల కలిగే ఇబ్బందులు అధిగమించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగా మాస్టర్లు శరత్, నిర్మల యోగా వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేస్తూ సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ఆసనాల సాధనపై విద్యార్థులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టులు ఉమారాణి, సైదులు, ఆశ వర్కర్లు రేణుక, సైదమ్మ, శైలజ, సునీత, శోభ పాల్గొన్నారు.

చీకటిమామిడిలో ధర్నా చేస్తున్న రైతులు, గ్రామస్తులు

లింక్ రోడ్ల కోసం అఖిలపక్షం ధర్నా

మునుగోడు, మే30: నియోజకవర్గంలోని అన్ని లింక్ రోడ్లు తామే మంజూరు చేయించినట్లు ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ నాయకులకు మండల పరిధిలోని చీకటిమామిటి గ్రామం ఏమి పాపం చేసిందని స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా లింక్ రోడ్లు మంజూరైనట్లు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకుంటున్నారు. ఇప్పుడు మంజూరైన అన్ని రోడ్లు కూడా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హయాంలోనే శంకుస్థాపన జరిగి నిధులు మంజూరు చేసిన ఘనత కూసుకుంట్లకే దక్కుతుంది. కానీ తామే రోడ్లు మంజూరు చేయించినట్లు చెప్పుతున్న కాంగ్రెస్ నాయకులకు ఘనత ఎలా దక్కుతుందో చెప్పాలన్నారు. మునుగోడు ఎమ్మెల్యేకు చీకటిమామిడి-చోల్లేడు, చీకటిమామిడి నుండి పలివెల కు లింక్ రోడ్లు ఎందుకు మంజూరు చేయలేదంటూ శుక్రవారం సాయంత్రం గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు, గ్రామస్తులు రోడ్డుమీద ధర్నా నిర్వహించి తమ నిరసన తెలియచేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ నాయకులు

అధ్యక్ష పదవి మాదిగలకు కేటాయించాలి

దామరచర్ల, మే 30: కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్ష పదవిని మాదిగలకు కేటాయించాలని మాదిగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ఇంతవరకు మాదిగలకు అధ్యక్ష పదవి కేటాయించలేదని, అనేకమంది మాదిగలు పార్టీని నమ్ముకొని జెండా మోశారని, ఇప్పటివరకు రెడ్డీలు, ఎస్టీలు, బీసీలు అధ్యక్ష పదవిలో కొనసాగారని ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న నూతన కమిటీల్లో మండల అధ్యక్ష పదవిని మాదిగలకు కేటాయించాలన్నారు. లేకుంటే మండల వ్యాప్తంగా ఉన్న మాదిగలు మూకుమ్మడి రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జనరల్ స్థానంలో ఎమ్మెల్యే ఉన్నారని, ఎస్టీ క్యాటగిరీలో జిల్లా అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా ఎస్టీ ఉన్నారని మండల అధ్యక్ష పదవిలో మాదిగలను నియమించాలన్నారు. కార్యక్రమంలో కొమ్ముదాసు, ఆకారపు గోపాల్, సందాల శంబయ్య, సదానందం, నాగేశ్వరరావు, నగేశ్, వసంత్‌కుమార్, రాజేశ్, కోట ఈశ్వర్, పరంగి సైదులు, గద్దల కాశయ్య, శ్రీను, రవి ఉన్నారు.

పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు

కొనసాగుతున్న 'బాలవిజ్ఞాన వినోదిని'

నకిరేకల్, మే 30: మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల పాలెం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల విజ్ఞాన వినోదిని వేసవి శిబిరం ఆహ్లాదకరంగా సాగుతున్నది. శిబిరంలో విద్యార్థులు వివిధ నైపుణ్యాలు, మంచి అలవాట్లు నేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏకుల కవితావిజయ్ వేసవి శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు వేసవిలో ఆటాపాటలు, కథలతో మాట్లాడే నైపుణ్యాలు, మంచి అలవాట్లు నేర్పించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహమూర్తి, కల్పన పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, మే 30: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే భవిత కేంద్రాన్ని మండలంలోని 18 ఏండ్లలోపు బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శుక్రవారం భవితకేంద్రాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. భవిత కేంద్రంలో నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపును ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. కేంద్రంలో కావాల్సిన మరమ్మతులను పరిశీలించారు. ఆమెవెంట ఎంఈవో రవి, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్‌పర్సన్ జానీపాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్పాన్సర్‌షిప్‌నకు ఎంపికైన శశాంక్

స్పాన్సర్‌షిప్ అందుకుంటున్న శశాంక్

మిర్యాలగూడ, మే 30: ఇండియా టాలెంట్ ఐడెంటిఫికేషన్ అండ్ డెవలప్‌మెంట్‌లో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులకు ఇచ్చే స్పాన్సర్‌షిప్‌నకు మిర్యాలగూడ పట్టణానికి చెందిన వనమాల శశాంక్ ఎంపికైనట్లు జిల్లా బ్యాడ్మింటన్ కోచ్ రామకృష్ణ శుక్రవారం తెలిపారు. శశాంక్ మిర్యాలగూడ పట్టణంలోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో ప్రాక్టీస్ మొదలుపెట్టి ప్రసుతం పుల్లెల గోపీచంద్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. 2024లో శశాంక్ ఏబీసీ ఏషియన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఇండియా తరపున చైనాలో రిప్రజెంట్ చేశాడని తెలిపారు. శశాంక్ ఈ ఘనత సాధించడంపై తల్లిదండ్రులు భవాని, శ్రీకాంత్, పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం

గుర్రంపోడు, మే 30: మండలకేంద్రంలోని కేజీబీవీలో ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం 11వ తరగతి(ఇంటర్మీడియట్) ప్రవేశపెట్టారని ఎస్వో విజయశ్రీ శుక్రవారం అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ గ్రూప్‌నకు అనుమతి వచ్చిందని, తల్లిదండ్రులు పిల్లలను కేజీబీవీకి పంపించాలని కోరారు. 6లో 40 సీట్లు, 11లో 40 సీట్లు ఉన్నందున విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మున్సిపాలిటీకి మినీ ట్రక్కులు

మిర్యాలగూడటౌన్, మే30: మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్య పనులు మరింత మెరుగైన పద్ధతిలో సేవలందించేందుకు వార్డుల్లో చెత్త సేకరించే 12 మినీ ట్రక్కులు మున్సిపాలిటీకి వచ్చాయి. జనవరి 2024 మున్సిపల్ పాలకవర్గం ఆఖరి సమావేశంలో మినీ ట్రక్కుల కొనుగోలు కోసం తీర్మానించారు. ఆన్‌లైన్ టెండర్ల ద్వారా సుమారు రూ.కోటిన్నరతో కొనుగోలు చేసినట్లు అధికారవర్గాల సమాచారం. వీటి కొనుగోలుతో వార్డుల్లో చెత్త సేకరించి డంపింగ్‌యార్డ్‌కు పంపించే పనులు మెరుగుపడనున్నాయి. మున్సిపాలిటీలో తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2న వందరోజుల కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నట్లు అధికారవర్గాల తెలిపాయి.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

చిట్యాల, మే 30: హైదరాబాద్ జలవిహార్‌లో శనివారం జరుగనున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం(హెచ్-143) రజతోత్సవ సభకు జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మూడ వేణు పిలుపునిచ్చారు. చిట్యాలలో శుక్రవారం మాట్లాడుతూ టీజేఎఫ్ ఆవిర్భవించి ఈనెల 31తో 25ఏండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈసభకు జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్దఎత్తున కదలి రావాలన్నారు. రాష్ట్ర సాధనే ధ్యేయంగా టీజేఎఫ్ ఆవిర్భవిందన్నారు.

నేడు నూతన భవనాలు ప్రారంభోత్సవం

నిడమనూరు, మే 30: మండలంలో శనివారం పలు నూతన భవనాలను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, పార్వతీపురంలో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని 11 గంటలకు ప్రారంభించేందుకు ముస్తాబు చేశారు.

రేపు బీసీల రాష్ట్రస్థాయి సమావేశం

మిర్యాలగూడ, మే 30: హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కళింగ భవన్‌లో ఆదివారం బీసీల రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి బీసీ సంక్షేమ సంఘాలతోపాటు అనుబంధ సంఘాల ప్రతినిధులు, నియోజకవర్గ నేతలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
1. Mahindra Jeeto Plus 16 BS-VI - 2022 TS29TB2624
2. ape city nxt+cng BS6-2023 TS29TB6851
3. ape city nxt+cng BS6-2023 TS29TB7937
4. BAJAJ RE Diesel BS VI-2023 AP39VC5310
Cell No.7337351819
D.No.797, 1st Floor, BharathReddy Complex
Opp: MRO Office, Main Road, Kodad-508206

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

జాలువారుతున్న ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఏఈ విక్రమ్, రైతులు

జాలు కాల్వ నిర్మాణం కోసం ప్రతిపాదనలు

శాలిగౌరారం మే 30: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే మార్గంలోని ఎన్జీకొత్తపల్లి శివారులోని కందికుంట, గారెకుంట చెరువులు జాలువారి ప్రమాదకరంగా మారాయి. దీంతో రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి, రైతులు కలిసి అధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం నీటి పారుదల శాఖ ఏఈ విక్రమ్ రైతులతో కలిసి జాలువారుతున్న చెరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాలువారుతున్న నీటిని తరలించేందుకు ప్రత్యేకమైన కాల్వ నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేశ్, లొడంగి మహేశ్, సంకటి శ్రీను, లింగయ్య, ఓగోటి శంకర్ ఉన్నారు.

దట్టమైన అడవిలా కనిపిస్తున్న బొర్రాయిపాలెం క్రీడాప్రాంగణం

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

త్రిపురారం, మే 30: బీఆర్ఎస్ పాలనలో గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు కంపచెట్లకు నిలయంగా మారాయి. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు నేడు అలంకారప్రాయంగా మారి దట్టమైన చెట్లు, పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలను అధికారులు పట్టించుకోకపోవడంతో వేసవిలో యువత ఆడుకునేందుకు మైదానాలు అనువుగా లేక పొలాల గట్లపైన ఆడుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మండలంలోని అన్ని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. గ్రామాల్లో వ్యాయామం కూడా చేస్తున్నందున క్రీడాప్రాంగణాలను పరిశుభ్రం చేసి వాకింగ్ ట్రాక్, కబడ్డీ, లాంగ్‌జంప్ కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రజలు, యువకులు కోరుతున్నారు.

మూఢనమ్మకాలు వీడాలి

దామరచర్ల, మే 30: మానవ మనుగుడ కొనసాగాలంటే మూఢనమ్మకాలు వీడాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్రకమిటీ సభ్యుడు కోలా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొల్లిగుట్టతండాలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి వారికి తగిన సూచనలు చేశారు. వేసవిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని, మన సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూనే మూఢనమ్మకాలు వదిలేయాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. నేటి సమాజంలో మార్కెట్ల లభించే నూనెల కంటే గానుగలత